neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY


## 34 నుంచి 38కి పెంచేందుకు రాష్ట్రపతి ఆమోదం




తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 22 శుక్రవారం మే 2026 సంపుటి : 15 సంచిక :362 పేజీలు 12 వెల : 5/-




## భట్టి బెర్త్‌పై మల్లగుల్లాలు..

### స్పీకర్ పదవి ఇచ్చి తప్పించాలని సీఎం వర్గం ప్రయత్నం

హైదరాబాద్, మే 20 (నీలగిరి వార్త:

రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా, కీలక మంత్రిగా ఉన్న భట్టి విక్రమార శాఖ మార్పు అంశం, ఆయన రాజకీయ భవిష్యత్తుపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తున్నది. ప్రస్తుతం ఆయన వద్ద ఉన్న ఆర్థిక శాఖను తప్పించడం ఖాయమనే సంకేతాల నడుమ, తెర వెనుక తీవ్రమైన చర్చలు, మల్లగుల్లాలు నడుస్తున్నాయి.

...మిగతా 2 లో...

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త...



- కనీస వేతనాలు అమలుకు నిర్ణయం
- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే21నీలగిరి వార్త:

కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని



## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత...

- సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్
- రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్

హైదరాబాద్,మే21నీలగిరి వార్త:

దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకు వచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ...మిగతా 2 లో...



## రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ..

### ఎన్నాళ్లీ మొద్ద నిద్ర అని ప్రశ్న!

- పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ రేవంత్ కు కేటీఆర్ లేఖ
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారన్న కేటీఆర్
- 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన
- గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచి డిపాజిట్ వసూలు చేస్తున్నారని మండిపాటు
- రైతు ద్రోహిగా రేవంత్ మిగిలిపోతారని వ్యాఖ్య

తెలంగాణలో ప్రస్తుతం పంట కొను గోళ్ల సంక్షోభం నెలకొందంటూ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రం లో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎంతకాలం మొద్దునిద్ర పోతారని ప్రశ్నిస్తూ ఆయనకు ఒక బహిరంగ లేఖ రాశారు. నెల 23న జరగ బోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, మార్చేసిందని ఆయన ఆరోపించారు.

...మిగతా 2 లో...

# నాయకుల అండాతో..మట్టి మాఫియా..

### సర్పంచులతో బేరాలు..

### ఇటుక బట్టీలకు సప్లై..

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో, కురిక్యాల, గుమ్ములాపూర్, కాట్నపల్లి ,మల్యాల, నల్ల మట్టి.. బంగారంతో సమానం రోజు రోజుకూ మట్టి తరలింపు ఆగటం లేదు. . నిబంధనలను తుంగలో తొక్కి చట్టాలను పాటించడం లేదు అధికారులకు తెలిసి కూడా ఏలాంటి చర్యలు లేవు అక్రమ దందా సాగిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల గండి కొడుతూ యథేచ్ఛగా చెరువులను గుల్ల చేస్తున్నారు. చెరువులు, కుంటలు ,మట్టి దొంగలించే వ్యక్తుల గుప్పిట్లో విధ్వంసానికి గురౌతు వాటి అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. అరికట్టాల్సిన అధికారులు నిద్రమత్తులో ఉన్నారు. గ్రామాలలో సర్పంచ్ల చేతివాటం మాఫియా ఆగడాలు ప్రతి గ్రామాలలో జరుగుతున్నాయి రాజకీయ సపోర్టుతో ప్రభుత్వ అధికారులు రాకుంటా వ్యవహారం నడిపిస్తున్నారు. ప్రకృతి సహజ సంపదను ఆదాయవనరుగా మార్చుకుని వ్యాపారం చేస్తున్నారు.మట్టి మాఫియా చెరువుల్లో కుంటల్లో చెట్లను పీకేసి మట్టిని తవ్వుతూ తరలిస్తున్నారు. నామమాత్రపు అనుమతులు తీసుకుంటూ అక్రమ దందా సాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సహజ వనరుల రక్షణపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తామని చెబుతున్నా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. అధికారులందరూ మాఫియాతో చేతులు కలపడంతో మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు నేరుగా రంగంలోకి దిగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాల అండదండలతో అధికారులు భయపడుతున్నారు.. చెట్లను తీసేసి తవ్వకాలుకోట్ల రూపాయల ప్రభుత్వ



తీయాలని గ్రామ అభివృద్ధికి ఎంత ఇవ్వాలని చెప్తూ తీర్మానం చేస్తూ మైనింగ్ నుండి క్యూబ్ మీటర్లు తీసేది ఉందని తెలిసి కూడా అధికంగా తీస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇటుక పట్టిలకు సప్లై చేయటం జరుగుతుంది. ఒక్క ట్రిప్ 5వేల పైగా అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి వ్యతిరేకిస్తే సర్పంచుల జులుం చూపిస్తున్నారు, సర్పంచ్ ఏ కదా, అని అనుకుంటే రాజకీయ నాయకుల అండదండలతో నడుస్తున్న నల్ల మట్టి వ్యాపారం వెంటనే స్పందించి విచారణ చేసి ఈ యొక్క మట్టి మాఫియా ఆగడాలని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## బీఆర్ఎస్ పాదయాత్ర అనగానే పాలమూరుపై సీఎం రివ్యూలు

హైదరాబాద్ : నీలగిరి వార్త:

పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండ గడుతూ బీఆర్ఎస్ పాదయాత్ర కచ్చితంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...

# బిసి కాలేజీ వద్దు..? రెడ్డి కాలేజ్ కావాలి..?

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)



కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో... రెడ్డి కళాశాలలో చదువు బాగుంటుంది అని విద్యార్థుల తల్లిదండ్రులకు ఏరా... బీసీ కళాశాలలో చదువు బావుండదు, రెడ్డి కళాశాలలో ఎక్కువ చదువు ఉంటుందని కొంతమంది స్కూల్ యజమాన్యం చెప్తున్నారు. కళాశాల యజమాన్యం ప్రచారంలో బీసీ కళాశాలలో చదువు తక్కువ ఉంటుంది. రెడ్డి కులస్తుల కళాశాలలో చదివితే బాగుంటుంది. తల్లిదండ్రులకు పి ఆర్ ఓ గాపని చేస్తున్న వ్యక్తులు చెప్తున్నారు .కుల,మత బేధాలు లేకుండా రెడ్డి కులస్తులు కళాశాల పెట్టినప్పుడు అందులో ఎస్ సీ , ఎస్టి ,బిసి, మైనార్టీ విద్యార్థులు చదువుతున్నారు . రాజకీయంగా రెడ్డి కళాశాలలు పెట్టాలి ఎదగాలని కళాశాలలు ప్రచారం చేస్తున్నారు, బీసీ కళాశాలను అనగతొక్కే ప్రయత్నంలో కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ప్రయత్నం చేస్తున్నారు. బీసీ సమాజానికి చెందిన వ్యక్తులు కళాశాల నడపకూడదా...? రెడ్డి కళాశాల సంబంధించిన వ్యక్తులే కళాశాలలు నడపాలా...? అనే ధోరణలో ఉన్నారు ,ప్రజలు కూడా ఆలోచించాలి విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఆలోచించండి, ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు ఈరోజు ఐఏఎస్, ఐపీఎస్ ,ఉన్నత అధికారులుగా ,ఉండటం చూస్తున్నాము కార్పొరేట్ వ్యవస్థలో ప్రవేట్ కళాశాలలో చదువు వస్తదనే భ్రమలో కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు, ఒక్కసారి ఆలోచించండి ఏ కళాశాలలో చదివిన కూడా ఆ కళాశాలలో చదువు చెప్పే టీచర్ పై ఆధారపడి ఉంటుంది. చిన్న కళాశాల, పెద్ద కళాశాలనే తీడా లేకుండా అన్ని ఒకే కళాశాల పరిగణిస్తారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో క్లాస్ రూమ్ లో కొత్త టెక్నాలజీతో, రూమ్ లో ఏ సీలతో విద్యార్థులకు ఏరా..చూడటానికి హైఫాయిగా కనబడటంతో విద్యార్థి తల్లిదండ్రులు మగ్గుచూపుతున్నారు. బిసి కళాశాలలో వైపై చూడటం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల వైపే మగ్గుచూపుతున్నారు కరీంనగర్లో కొన్ని కళాశాలలు బిసి కళాశాల పై కొంతమంది టార్గెట్ చేస్తూ అనగ తొక్కుతున్నారు. రెడ్డిలు మాత్రమే కళాశాల నడపాలా బీసీలు ఎస్సీలు, ఎస్టీలు కళాశాలు పెట్టకూడదా ,ఆ కళాశాలలో చదవకూడదా కుల వ్యవస్థతో నడుస్తున్న కొన్ని కార్పొరేట్ కళాశాలలు కరీంనగర్లో నాటకపోయిన కొన్ని విద్యాసంస్థలు కుల రాజకీయ వ్యవస్థలో ఉన్నారు. రెడ్డి కళాశాలలో రెడ్డి విద్యార్థులకు అతి తక్కువ ఫీజుగా తీసుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు, మాత్రం ఫీజులో రాయితీ లేకుండా ప్రయత్నం చేస్తున్నారని కొంతమంది బీసీ కళాశాల యజమానులు ఆరోపిస్తున్నారు.



## 48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ!

- నిప్పుల కొలిమిలా ఏపీ
- పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత
- పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రాష్ట్రంలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా నమోదు
- వచ్చే సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్‌లో వేసవి తన ప్రతాపాన్ని తీవ్రస్థాయిలో చూపిస్తోంది.

...మిగతా 2 లో...

# పట్టణాన్ని కోతుల లేకుండా మారుస్తాం

## మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోతుల బోన్ల పరిశీలన

### శ్రీశైలం, మున్ననూరు అడవులకు కోతుల తరలింపు

**దేవరకొండ నీలగిరి వార్త**

పట్టణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, పట్టణాన్ని పూర్తిస్థాయిలో కోతుల లేకుండా మారుస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బోన్లలో పడిన కోతులను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం పట్టుబడిన కోతులను సురక్షితంగా శ్రీశైలం, మున్ననూరు ఫారెస్ట్ ఏరియాకు తరలించారు.?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజల రక్షణ, వారికి అన్ని రంగాలలో మెరుగైన సేవలు అందించడమే తమ మున్సిపాలిటీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల కోతులు ఆశించిన స్థాయిలో బోనుల్లోకి రావడం లేదని, అయినప్పటికీ ప్రత్యేక శ్రద్ధతో వీటిని పట్టుకుంటున్నామని చెప్పారు. జూన్ నెల తర్వాత ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పట్టణం నుండి కోతులను పూర్తిస్థాయిలో తరలిస్తామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, జవాన్లు శరత్, రాజేష్ ,కోతుల తరలింపు నిపుణుడు సుబ్రహ్మణ్యం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# యాఫీ ప్రెసిడెంట్ అనుగొంటి ఎల్లయ్యను ఘనంగా సన్మానించిన మలక్‌పేట ఎస్‌బీఎమ్ రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

మలక్‌పేట ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయాన్ని మొట్టమొదటిసారిగా సందర్శించిన దేవరకొండ బ్రాంచ్ లియాఫీ ప్రెసిడెంట్ అనుగొంటి ఎల్లయ్యను మలక్‌పేట సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ శాలువాతో ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ కార్యాలయ ప్రగతి, విశేషాలను ఎల్లయ్యకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ బ్రాంచ్ మరింత అభివృద్ధి సాధించేందుకు ఏజెంట్లందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏజెంట్లతో తనకు ఉన్న అనుబంధాన్ని, అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనని ఈ సందర్భంగా రాము చౌహాన్ భావోద్వేగంగా పేర్కొన్నారు.అపూర్వ ఆహ్వానం మరిచిపోలేను: అనుగొంటి ఎల్లయ్య
సన్మాన గ్రహీత, దేవరకొండ లియాఫీ ప్రెసిడెంట్ అనుగొంటి ఎల్లయ్య మాట్లాడుతూ.. తాము మొదటిసారి మలక్‌పేట బ్రాంచ్‌కు వచ్చినప్పుడు ఎస్‌బీఎమ్ రాము చౌహాన్ అందించిన అపూర్వమైన ఆహ్వానం, ఆతిథ్యం తన జీవితంలో ఎన్నటికీ మరిచిపోలేనని కొనియాడారు. ఒక సాధారణ ఏజెంట్‌గా వచ్చినప్పటికీ, ఎంతో సాదరంగా ఆహ్వానించి, ప్రేమగా పలకరించి సన్మానించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఒక బ్రాంచ్ మేనేజర్‌గా ఆయన చూపిన మర్యాదలు, సంస్కారం ప్రతి ఒక్కరూ నేర్చుకోదగ్గవని ఎల్లయ్య ప్రశంసించారు.?కాగా, ఇదే సందర్భంలో గతంలో దేవరకొండ బ్రాంచ్‌లో ఎస్‌జీఏ గా పనిచేసి, ప్రస్తుతం ఇక్కడ సేవలందిస్తున్న బి. వెంకటరమణతో పాటు ఇతర సిబ్బందిని కూడా ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి ముచ్చటించారు.




# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి.

## పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 21**



మునగాల:?భారత మాజీప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలువేసిఘన నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షులు, జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ఆధ్వర్యంలో జరిగిన, ఈకార్యక్రమానికి పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ శాస్త్ర, సాంకేతిక రంగాల ప్రగతికి, యువతకు ఓటు హక్కు కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కొల్లా కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, తూణం కృష్ణ, పాశం శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, కట్టెబోయిన శ్రీను, షాబుద్దీన్,సుందరి వెంకటేశ్వర్లు, వంగూరి గోపి,ధన మూర్తి,సైదిబాబు, గంధం పాండు, ఉప్పగండ్ల శ్రీను, సుశీల రాజు, రామిశెట్టి హరి ప్రసాద్, పిడతల శ్రీను, గుండపంగు రమేష్, లచ్చిమల్ల రామ్మోహన్, రహీం, శోభన్, రహీం, బాజాన్,నజీర్, అలీ భాయ్, ముస్తఫా, ఖాజా గౌడ్, పత్తిపాక జనార్దన్, బండారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు....

# సంకల్పమే ఆయుధం: పల్లె మట్టి నుండి వెండితెరపైకి..

# నటుడు, నిర్మాత 'లెంకల అశోక్ రెడ్డి' ప్రస్థానం









సంకల్పమే ఆయుధం: పల్లె మట్టి నుండి వెండితెరపైకి.. నటుడు, నిర్మాత 'లెంకల అశోక్ రెడ్డి' ప్రస్థానం

**దేవరకొండ నీలగిరి వార్త**

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది" అంటారు. ఈ మాట లెంకల అశోక్ రెడ్డి జీవిత గమనాన్ని గమనిస్తే అక్షరాలా నిజమనిపిస్తుంది. చిన్నతనం నుంచే కళలు, నాటకాల పట్ల ఉన్న మక్కువ ఆయన్ను వెండితెరపై అద్భుతాలు సృష్టించే స్థాయికి ఎదిగేలా చేసింది. గ్రామీణ ప్రాంతం నుండి సినిమా రంగంపై మక్కువతో పరిశ్రమలోకి అడుగుపెట్టి, నేడు నూతన చిత్ర నిర్మాతలకు, దర్శకులకు ఆయన ఒక ఆదర్శంగా నిలుస్తున్నారు.

### పల్లెటూరి మూలాలు.. సందేశాత్మక చిత్రాలు

పల్లెటూరు నుండి ప్రారంభమైన అశోక్ రెడ్డి ప్రయాణంలో ఆయన ఎప్పుడూ తన మూలాలను మరువలేదు. పల్లె వాసనలు, పల్లె సంస్కృతి, పల్లె మాటలు, అక్కడి జీవన విధానాన్ని గుండెల్లో దాచుకున్న ఆయన, తను నిర్మించే ప్రతి చిత్రంలోనూ ఒక చక్కని సందేశాన్ని అందిస్తున్నారు. కథా నేపథ్యాన్ని సైతం పల్లె వాతావరణంలోనే అల్లుకుంటూ, ఆ మట్టి వాసనను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరిస్తున్నారు. కేవలం సినిమాలను నిర్మించడమే కాకుండా, తన సినిమాల ప్రమోషన్ కోసం తిరిగి పల్లె ప్రజల చెంతకే వెళ్తూ, వారిని చైతన్యవంతులను చేస్తున్నారు.

### కార్పొరేట్ సవాళ్లను ఎదురొడ్డి..

ప్రస్తుతం సినిమా రంగం అంతా కొందరి చేతుల్లోనే బందీ అయిపోయింది. కార్పొరేట్ బడా బాబుల కబంధహస్తాలలో చిక్కుకుని, వారు తీస్తేనే సినిమా.. వారు రిలీజ్ చేస్తేనే థియేటర్ అనే విపత్కర పరిస్థితులు నడుస్తున్నాయి.
?ఇలాంటి తరుణంలో కూడా లెంకల అశోక్ రెడ్డి అధైర్యపడలేదు. కేవలం తనకు ఉన్న కళాభిమానం, నటనపై ఆసక్తి, చిత్ర నిర్మాణంపై ఉన్న పట్టుతో సవాళ్లను ఎదుర్కొంటూ వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతున్నారు. విజయాన్నే లక్ష్యంగా చేసుకుని దూసుకుపోతున్నారు.

### పాత్ర ఏదైనా.. పరకాయ ప్రవేశం!

లెంకల అశోక్ రెడ్డి కేవలం నిర్మాత మాత్రమే కాదు, విభిన్న పాత్రల్లో మెప్పించగల అద్భుతమైన నటుడు కూడా. ఎలాంటి నటన శిక్షణ తీసుకోకపోయినప్పటికీ, చిన్నతనం నుండి సమాజాన్ని పరిశీలిస్తూ చూసి నేర్చుకున్న నటన ఆయనను నటుడిగా నిలబెట్టింది. తెరపై పాత్ర ఏదైనా సరే, అందులో జీవించడం ఆయన ప్రత్యేకత.లెంకల అశోక్ రెడ్డి చిత్రాల మైలురాళ్లుఇప్పటికే 4 చిత్రాలను విజయవంతంగా పూర్తి చేశాయి.మరికొన్ని చిత్రాలు ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.అతి తక్కువ కాలంలోనే ఎక్కువ చిత్రాలను నిర్మించి సరికొత్త రికార్డు సృష్టించారు.
పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్నవారికే సాధ్యం కాని ఈ ఘనతను, అశోక్ రెడ్డి అతి తక్కువ కాలంలో సాధించడం సామాన్యమైన విషయం కాదని సినీ విశ్లేషకులు, చిత్ర ప్రేమికులు కొనియాడుతున్నారు.కుటుంబ యాక్షన్ చిత్రాలను నిర్మిస్తూ అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకర్షిస్తున్న అశోక్ రెడ్డి చిన్న చిత్రాలను ప్రోత్సహిస్తూనే సినిమాలు మరింత వస్తాయని గ్రామీణ ప్రాంతాలలో కథలు రాసుకొని అనేక మంది డైరెక్టర్లు బడ్జెట్ సినిమా తీయలేక ప్రొడ్యూసర్స్ ముందుకు రాక అనేకమైనటువంటి మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన మాటల్లో తెలిపారు. చిన్న చిత్రాల సినిమాలను తొందరగా రిలీజ్ చేయవచ్చని అభిప్రాయపడుతున్నారు.నల్లగొండ జిల్లా గుర్రంపూడు మండలం మక్కా పల్లి గ్రామం పెద్దగా ఎవరికి తెలియక పోయినప్పటికీ నిర్మాతగా నటుడుగా లెక్కల అశోక్ రెడ్డి ద్వారా గ్రామం పేరు ప్రాచుర్యంలోకి వచ్చింది. "సంకల్పమే ఆయుధంగా" విజయాల అంచులకు చేరుకుంటున్న లెంకల అశోక్ రెడ్డి మున్ముందు మరెన్నో వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించాలని, చిత్రసీమలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిద్దాం!

# జూన్ 1న సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి..

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి.

## జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సురవి యాదయ్య గౌడ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 21**

మునగాల:గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 1న చేపట్టబోయే ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. గురువారం కోదాడ పట్టణంలో క్యాంప్ ఆఫీస్ ముట్టడికి సంబంధించిన వాల్ పోస్టర్లను జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సురవి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల కాలంలో సర్పంచులు అప్పులు తెచ్చి మరీ గ్రామాల్లో ఎన్నో ప్రగతి పనులు చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్ఎఫ్‌సీ,ఎస్‌డీఎఫ్, సీడీఎఫ్ మరియు మన ఊరు మన బడి నిధులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు కొందరు ఆత్మహత్యలు చేసుకోగా మరికొందరు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బిల్లులు చెల్లించకపోతే జూన్ 1న హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాజీ సర్పంచులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కేశబోయిన మల్లయ్య యాదవ్, కోదాడ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు దొంగల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పొట్ట శ్రీ విజయ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# మహా న్యూస్ అధినేత,వంశీ కృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..

## జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన జిల్లా స్వేరోనెట్వర్క్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 21**

మహా న్యూస్ అధినేత వంశీకృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ స్వేరో నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీకి గురువారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి బాగోతాన్ని బయటపెట్టారన్నారు.?అయితే, సమాజానికి,వాస్తవాలు వివరించిన ఆర్ఎస్పీని అభినందించాల్సింది పోయి, మహా న్యూస్ ఛానల్‌లో ఆయనపై అసభ్యకరమైన పోల్ నిర్వహించడం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్పీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన వంశీకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పిడమర్తి దశరథ, పాల్వాయి లక్ష్మణ్, పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య, కొండ కిరణ్, లలిత, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు తప్పనిసరిగా. రైతు రిజిస్ట్రేషన్ ఐడి చేయించు కోవాలి. గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 21**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వ్యవసాయఅధికారులు రైతు రిజిస్ట్రేషన్ ఐ.డి.కార్యక్రమం నిర్వహించి.ఇప్పటివరకు రైతు రిజిస్ట్రేషన్ ఐ.డి.చేయించుకోని, రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఐ.డి.అందించారు.తదుపరి రైతులకు అవగాహన కల్పించారు,
ఈసందర్భంగా గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ,వ్యవసాయ భూములు ఉన్న ప్రతి రైతు విధిగా రైతు రిజిస్ట్రేషన్ ఐడి చేయించు కోవాలని. అదేవిధంగా రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఇతర ప్రభుత్వ పథకాలు. రైతు భరోసా, రైతుభీమా,రైతులకు అవసరమైన యూరియా తదితర అవసరాలకు ఈ ఐడి ఎంతో ఉపయోగపడుతుందని . ప్రభుత్వ పథకాలను. సులభంగా పొందవచ్చుఅనిఇతర సబ్సిడీలు రాయితీలుపొందాలన్నా,ప్రభుత్వం అందించే ఎలాంటి ఆర్థిక సహకారమైన నేరుగా రైతు ఖాతాలోకి చేరుతుందని రైతుగా గుర్తింపు లభిస్తుందని వ్యవసాయానికి సంబంధించిన అన్ని సేవలను పొందవచ్చు అని. కావున భూములు ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఈ రైతు రిజిస్ట్రేషన్ ఐడి పొందాలని. ఈఅవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని. లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వం అందించే ఎలాంటి పథకాలు సబ్సిడీలు రాయితీలు ఎరువులు ఎలాంటి సేవలు పొందలేరని కావున. వ్యవసాయ అధికారులు, చెప్పే సలహాలు సూచనలు పాటించాలనిఅన్నారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ పి ప్రశాంతి మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు,గ్రామ వ్యవసాయ అధికారి మహితారెడ్డి, పంచాయతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం: రైతులు అధైర్యపడొద్దు





**జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మిక తనిఖీ**

**హైవేపై వాహనాలు ఆపి, మిల్లులకు ధాన్యం తరలింపు**

**తాలు, తరుగు పేరుతో ఇబ్బంది పెడితే కఠిన చర్యలు: ఎస్పీ హెచ్చరిక**

**దేవరకొండ నీలగిరి వార్త**

దాన్యం కొనుగోలు వేగవంతం చేసే విషయమై గురువారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండలం, వ్యవసాయ మార్కెట్ యార్డులోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా హైవేపై ఖాళీ లారీలు , డీసీఎం లాంటి వాహనాలను ఆపి వాటిని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి ధాన్యాన్ని మిల్లులకు పంపించే ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దేవరకొండ డివిజన్లో రబీ ధాన్యం కొనుగోలుగో భాగంగా దేవరకొండ డివిజన్లో 69 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు కు గాను ఇప్పటివరకు 49 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, దాదాపు ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, తక్కినది వారం, పది రోజుల్లో లిఫ్ట్ చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడం జరిగిందని, రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అధైర్యపడవద్దని తెలిపారు. కొనుగోళ్లు వేగంగా చేసేందుకుగాను జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని చర్లలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుడిపల్లి మండలం, చిలకమర్రి చౌరస్తా లోని లక్ష్మీ దుర్గ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకోవడంలో జాప్యం చేయవద్దని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు లేదా ఇతరులు తాలు, తరుగు పేరు మీద రైతులను ఇబ్బందులకు గురి చేస్తే తక్షణమే తమకు ఫోన్ చేయాలని, జిల్లా కలెక్టర్ తో పాటు ,తాను, జిల్లా యంత్రాంగం మొత్తం రైతుల కోసం పని చేస్తున్నామని అన్నారు. పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాం పతి నాయక్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు

**- ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్**



నీలగిరి వార్త గరిడేపల్లి... గరిడేపల్లి మండలంలో తీవ్రంగా ఎండలు వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి శ్రీకాంత్ గౌడ్ సూచించారు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకి రావద్దు అని ఆయన తెలిపారు తగ్గినంత నీరు తాగుతూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని చిన్న పిల్లలు వృద్ధులు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు

# ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం

**నీలగిరి వార్త, సూర్యాపేట**

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో గురువారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరా చార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, సోమా సుమన్, ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, ఓరుగంటి అశోక్, అంతటి దినేష్, వీరవెల్లి రామ్మూర్తి, కక్కిరేణి విజయ్, గోదాదేవి, మౌనిక, ప్రసన్న, రేణుక, హేమలత, స్వాతి



అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, తిరుమల ప్రతీక్ , తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయల సాధనకు కృషి చేయాలి. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 21**

మునగాల:భారతమాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఏర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు.గురువారం వారి నివాసంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక వార్డు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, కౌన్సిలర్లు తోట శ్రీను,కోటిరెడ్డి, కందుల కోటేశ్వరరావు, హరి ప్రసాద్,పాశం శ్రీను,గుండాపూనేని నాగేశ్వరరావు,గంధం పాండు, వంగూరి గోపి, షాబుద్దీన్, సుశీల రాజు, ఉప్పుగండ్ల శ్రీను,ముస్తఫా, జనార్ధన్, అలీ భాయ్, కాంపాటి శ్రీను, బాజాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

**భారతదేశ ఆరవ ప్రధానమంత్రిగా 40 సంవత్సరాల చిన్న వయసులోనే ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించిన రాజీవ్ గాంధీ 1991 మే 21 న తమిళనాడు లోని పెరంభుదూర్ లో జరిగిన ఆత్మావుతి దాడిలో మరణించాడు**

**మద్దిరాల నీలగిరి వార్త మే 22**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగినది మద్దిరాల మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది ఈ సందర్భంగా కృష్ణమూర్తి మీడియాతో మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూర దృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు దేశంలో సమాచార సాంకేతిక రంగం టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని పేర్కొన్నారు యువతకు రాజకీయాలలో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం మహిళ సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు దేశ ఐక్యత లౌకికవాద పరిరక్షణ కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుల్తాన్ నరేష్ మండల సోషల్ మీడియా నాయకులు సతీష్ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నీటి సంరక్షణపై గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన

**గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి మే 21 :.**

నీటి సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన జలసంచాయి జెన భాగితరి - జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గట్టుప్పల్ మండలంలోని తేరటుపల్లి, వెల్మకన్నె , కమ్మ గూడెం, శేరి గూడెం గ్రామాలలో గ్రామపంచాయతీలో తెలంగాణ సంస్కృతి కళాకారుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో నీటి సంరక్షణ పనులు నీటిని ఒడిసిపెట్టడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో వసంత లక్ష్మి మాట్లాడారు చెరువుల శుభ్రత, వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని,మొక్కలను విరివిగా నాటాలని, భవిష్యత్ తరాలకు తాగునీటి కొరత రాకుండా ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. నీరు ఉంటేనే జీవం ఉంటుందని, ప్రతి చుక్కను కాపాడుదామని వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సింగం వెంకటేశ్వర్లు, రావుల స్వప్న రమేష్, పంకర్ల ప్రభాకర్, మెరుగు సాలమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు అందజేసిన ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్నగర్**

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సిఫారసుతో షాద్ నగర్ నియోజకవర్గంలో పలువురికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ కార్యాలయం షాద్ నగర్ లో లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధులు మరియు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు నడికూడ అనిత రఘునాథ్ యాదవ్,బిఎస్ సుధీర్ మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు,మామిడి పల్లి మాజీ ఎంపీటీసీ కాట్నా రవీందర్,మాజీ సర్పంచులు శేరిగూడ ప్రశాంత్ రెడ్డి,పాపిరెడ్డి గూడ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కొండన్నగూడ ఎలగనమోని శ్రీనివాస్ యాదవ్,కిషన్ నగర్ శ్రీశైలం యాదవ్,చౌలపల్లి డిప్యూటీ సర్పంచ్ సత్తయ్య, నర్సప్పగూడ ఉపసర్పంచ్ సిద్దయ్య, బిఆర్ఎస్ నాయకులు యాదయ్య,శేరి శ్రీనివాస్ రెడ్డి నర్సప్ప గూడ జంగిల్ కుమార్,రంగాపూర్ ఆంజనేయులు,గణేష్ అవినాష్ నవీన్,నందిగామ తుప్పుడు క్రిష్ణ బిఆర్ఎస్ నాయకులు దినేష్ సాగర్, కుమ్మరి విష్ణు, నారాయణ, అంజయ్య గౌడ్,మహిపాల్ గౌడ్, మేకల రాజు,జంగయ్య, డాక్టర్ నాగేష్, ప్రశాంత్, సల్లావుద్దీన్,కావలి నరసింహ, కర్రోల శివకుమార్,ప్రకాష్, వీరేందర్, శివ,శేఖర్, బాలకృష్ణ, నడి కూడా సంతోష్ యాదవ్, మల్లేష్, హన్మారి రాజు,కుమ్మరి అభి తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ లో మైక్రోసాఫ్ట్ భారీ డేటా సెంటర్

## ఈ ఏడాదిలోనే ప్రారంభం!

**నీలగిరి వార్త ప్రతినిధి**

షాద్ నగర్: మైక్రోసాఫ్ట్ ఇండియా అధ్యక్షుడు పునీత్ చందోక్ – దక్షిణ భారత ఐటీ హబ్ అయిన హైదరాబాద్‌లో శరవేగంగా ఈ భారీ డేటా సెంటర్ పనులు – హైదరాబాద్‌లోని డేటా సెంటర్ల విస్తరణకే అధికంగా పెట్టుబడి అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్, హైదర్షబాద్?లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్‌ను కొన్ని నెలల్లోనే అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహక ఏర్పాట్లు చేస్తోంది. దక్షిణ భారత ఐటీ హబ్ అయిన హైదరాబాద్‌లో ఈ భారీ డేటా సెంటర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ ఓ ఈవెంట్?లో వెల్లడించారు. దేశీయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ అందిస్తున్న అజూర్ క్లౌడ్ సర్వీసెస్?తోపాటు, కోపైలెట్ 365 ఏఐ అసిస్టెంట్లకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఐటీ మార్కెట్లలో ఇండియా ముందంజలో ఉంది. ఇక్కడ 100 కోట్ల మందికి పైగా ఇంటర్నెట్ సేవల వినియోగదారులున్నారు. స్కిల్స్ ఉన్నవారి లభ్యతా కూడా అధికంగా ఉంది. ఈ నేపథ్యంలోనే గతేడాది చివరిలో మైక్రోసాఫ్ట్ రూ.1.45 లక్షల కోట్ల భారీ పెట్టుబడి ప్లాన్?ను ప్రకటించింది. ఇందులో అధిక మొత్తం హైదరాబాద్‌లోని డేటా సెంటర్ల విస్తరణకే పెట్టనుంది. ఇప్పటికే సంస్థకు పుణె, చెన్నై, ముంబయిలలో డేటా సెంటర్లు ఉన్నా, హైదరాబాద్‌లో నిర్మిస్తున్న డేటా సెంటర్ల సముదాయం అన్నింటికన్నా అతి పెద్ద దానిగా నిలవనుంది.

**.షాద్‌నగర్ పరిసరాల్లో.**

హైదరాబాద్ సమీపంలోని షాద్‌నగర్ (41 ఎకరాలు), మేకగూడ (22 ఎకరాలు) చందన్‌వెల్లిలో 53 ఎకరాల స్థలంలో మైక్రోసాఫ్ట్? సంస్థ తమ డేటా సెంటర్ల సముదాయాన్ని నిర్మిస్తోంది. సమీపంలోని కొత్తూర్, నందిగామ ప్రాంతాల్లో కూడా పలు స్థలాలు కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.మేం ఎంతో ముందున్నాం : దేశంలో కొత్తగా అమల్లోకి వచ్చిన డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టం నిబంధనల ప్రకారం వినియోగదారుల డేటాను స్థానిక సర్వర్లలోనే భద్రపరచడం అనివార్యం. ఈ నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో




ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద భారీ డేటా సెంటర్ నిబంధనల అమలుకు ఎంతో కీలకం కానుంది. గూగుల్, అమెజాన్ వంటి సంస్థల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో తాము ఎంతో ముందున్నామని పునీత్ చందోక్ ధీమా వ్యక్తం చేశారు.మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న పలు కీలక ఏఐ ఫీచర్ల రూపకల్పనలో ఇండియన్ ఇంజినీర్ల పాత్ర ఎంతో ఉందని చందోక్ వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌లో 22,000 మందికి పైగా ఎంప్లాయిస్ పనిచేస్తున్నారని, ప్రస్తుతం మార్కెట్లో ఆర్టిఫిషియల్? నిపుణులకు డిమాండ్ విపరీతంగా పెరిగిందని చెప్పారు. సరైన ప్రతిభావంతులను ఎంచుకోవడం ఐటీకీ సవాలుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే భారత్‌లో ఏఐ విప్లవానికి మైక్రోసాఫ్ట్ సారథ్యం వహిస్తుందని పునీత్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఐటీ దిగ్గజాల అండ : దేశీయ ఐటీ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్‌తో పాటు కాగ్నిజెంట్ వంటి సంస్థలు మైక్రోసాఫ్ట్ ఏఐ సేవలను భారీ స్థాయిలో ఇప్పటికే వినియోగిస్తున్నాయి. ఈ సంస్థలు ఒక్కోటి దాదాపు 50,000 కు పైగా కోపైలెట్ లైసెన్సులను కొనుగోలు చేశాయి. దీంతో మౌలిక వసతుల అవసరం మరింతగా పెరిగింది.

# శ్రీ బసవేశ్వర నూతన కిరాణ, జనరల్ స్టోర్ ను ప్రారంభించిన బి ఆర్ యస్ నాయకులు

## బి నరేందర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ. పూరషోత్తం చారి

**నిలగిరి వార్త జిల్లా ప్రతినిది నవాబ్ పేట్ మండలం**

మండల పరిధిలో ని ఎక్ మామిడి గ్రామం లో నూతన గా కిరాణషాప్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బార్వాది నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చారి వారు మాట్లాడుతూ గ్రామంలో పత్తి రాజు ప్రారంభించడం అని ప్రజలకు అందుబాటులో అన్ని సరుకులు ఉండే విధంగా చూసుకోవాలని అందరిని కలుపుకునే విధంగా షాపును నడిపించుకోవాలని. మంచిగా షాపులో ఉన్నత లాభాలు నడిపించాలని దేవుడు ఆశీస్సులతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు తెలియజేశారు కార్యక్రమంలో. పత్తి రాజు కుటుంబ సభ్యులు. మిత్రులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా పిట్టల జంగం ముదిరాజ్ నియామకం

## బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతా: జంగం ముదిరాజ్

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ నగర అధ్యక్షుడిగా పిట్టల జంగం ముదిరాజ్ నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ బాబు మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమ్రాజ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఒక ముఖ్యమైన సమావేశంలో పిట్టల జంగం ముదిరాజ్‌కు ఆర్ కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పిట్టల జంగం ముదిరాజ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన బీసీ ఉద్యమ నేత, టైగర్ ఆర్. కృష్ణయ్యకు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమ్రాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీసీ విద్యార్థుల, నిరుద్యోగుల మరియు వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు. బీసీల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం క్షేత్రస్థాయిలో సంఘాన్ని బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు. పిట్టల జంగం ముదిరాజ్ నియామకం పట్ల గ్రేటర్ హైదరాబాద్‌లోని పలువురు బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్‌లో బీసీ ఉద్యమం మరింత ఉధృతంగా ముందుకు సాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తూ, జంగం ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు


**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు గురువారం ఘనంగా జరిగింది. ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో ఈ లెక్కింపును చేపట్టారు.?గడిచిన 59 రోజులకు గాను స్వామివారికి రూ. 3,66,693 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.బి. రవీంద్ర రెడ్డి మీడియాకు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈఓ రవీంద్ర రెడ్డితో పాటుముదుంబై వెంకట రమణా చార్యులు, డాక్టర్ తులసి వెంకట రమణా చార్యులు?, జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, ? సానాధి శంకర్, గణేష్ (కన్నా), హేమంత్ కుమార్, శ్రీకాంత్, అనిత, పద్మావతి ?భక్తులు: రత్నమాల, గాంధీ, కె.వి.ఎస్. ప్రసాద్, శ్రీదేవి, మాధవి, వి. సరిత, ప్రతిభ, లక్ష్మీ, వరలక్ష్మి, దివ్య, హర్షిత, సీతాలక్ష్మి, రామలక్ష్మి, నారాయణమ్మ, ఎల్లమ్మ, నాగమల్లేశ్వరి, శ్రీలక్ష్మి, గంగా, సాయి తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గణేష్ ముదిరాజ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



శేరిలింగంపల్లి నియోజకవర్గం మదినగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ , వారి మిత్ర బృందం తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జాజి రావు, శ్రీను, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.ఈ మహోత్సవానికి రమేష్ ముదిరాజ్ గ్రామస్తులు మరియు దేవాలయం కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

# యువ రాజకీయాలకు నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ..





## టి పి సి సి జనరల్ సెక్రటరీ వి.జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

భారతదేశ యువతకు రాజకీయాల్లో కొత్త దిశానిర్దేశం చేసిన మహానేత, ఆధునిక భారత నిర్మాణ శిల్పి, మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు.మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కేఫ్ సమీపంలో నాయకులు రవి కుమార్ నాయీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, ప్రజలతో కలిసి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ యువనాయకులు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించేందుకు ఓటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికాం, ఐటీ రంగాలకు పునాదులు వేయడం, కంప్యూటరైజేషన్‌కు శ్రీకారం చుట్టడం వంటి నిర్ణయాలు దేశ భవిష్యత్తును మలిచాయి" అని పేర్కొన్నారు.అదేవిధంగా మహిళా సాధికారత, సమ్మిళిత విద్య, సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమాలు, శాంతి ఒప్పందాల అమలు వంటి అనేక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు అలీ,బాష్పాక యాదగిరి,నగేష్ నాయక్,నాయకులు నాగేశ్వర్ రావు,శేఖర్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,కావూరి ప్రసాద్,మన్నేపల్లి సాంబశివ రావు,ప్రభాకర్ రెడ్డి,కనకమామిడి నరేందర్ గౌడ్,రాములు గౌడ్,నర్సింహ గౌడ్,మిరియాలప్రీతం,రాజేష్,శివకుమార్, విష్ణు, పద్మరావు,సౌందర్య రాజన్,నర్సింగ్ రావు,వెంకట్ రెడ్డి,సాదిక్,జావేద్,రామచందర్ గౌడ్,నరేందర్ ముదిరాజ్,గోపాల్ నాయక్,శంకర్ గౌడ్,చిన్న,కార్తీక్ గౌడ్,రిజ్వాన్,అలీ మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత,జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి కాంగ్రెస్ నాయకులు నివాళులు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో కొవ్వూరు పట్టణం నందు కొవ్వూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులైన బచ్చు బుజ్జి బాబు ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అయిన సాకా పుల్లారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం గ్రామాల అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానంతో కృషి చేసారని, అలాగే 18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రావడానికి కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు కలిగె గంగ రాజు, గొల్ల లక్ష్మణరావు, కామిశెట్టి భద్రం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాన్నారు.



# కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

చాగల్లు భారత దేశం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మట్టా సుబ్బారావు ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి జిల్లా భాస్కరరావు బర్రె నాగేశ్వరరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు జై జై కాంగ్రెస్



# వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

:

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడిరాష్ట్రవాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మే 26వ తేదీ వరకు జిల్లాలో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాళ్లపూడి తహశీల్దార్ లక్ష్మీ లావణ్య కోరారు.ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు అత్యవసరం అయితేనే బయటకు రావాలని, తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు లేకుండా నీటి నిల్వలు చేసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కూలీలు, రైతులు, నిర్మాణ కార్మికులు, ఫీల్డ్ వర్క్ చేయు సిబ్బంది ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు నిర్వహించుకోవాలని

వడగాలుల ప్రభావం దృష్ట్యా మండల యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయిలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.



# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కొవ్వూరు ఆర్టీసీ డిపో గ్యారేజ్ సెక్రటరీ సిహెచ్ శివ అన్నారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కొవ్వూరు ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కొవ్వూరు సభ్యులు రెండవ రోజు గేట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కొవ్వూరు ఆర్టీసీ డిపో గ్యారేజ్ సెక్రెటరీ సిహెచ్ శివ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంయుక్తంగా విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ ఉద్యోగులతోనే నడిపేలా చర్యలు చేపట్టాలని, కాల పరిమితి తీరిపోయిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, ఆర్టీసీ ఉద్యోగులుగా రిటైర్డ్ అయినా మరియు చనిపోయిన వారికి రావలసిన సొమ్మును వెంటనే అందించాలని, స్త్రీ శక్తి పథకం అమలులో జీరో టిక్కెట్ విధానాన్ని నిలుపుదల చేసి మిగిలిన వారికి టిక్కెట్టు ఇచ్చే విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి ఆర్టీసీ ఉద్యోగులకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి ఉద్యోగుల సమస్యలను అనేక పర్యాయాలు తీసుకువెళ్లడం జరిగిందని అయినా నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు తక్షణమే రాష్ట్ర




ప్రభుత్వం చొరవ తీసుకుని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కమిటీ కొవ్వూరు డిపో గ్యారేజ్ అధ్యక్షులు పి కృష్ణమోహన్, సభ్యులు కే రమణ ,ఎల్ వి ఎస్ వర్మ , జిల్లా కమిటీ సభ్యులు వి వి టి ప్రసాద్,చిన్న వాసు, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# కులగణనపై సుప్రీం కోర్టు తీర్పు చరిత్రాత్మకం: బీసీ సాధికారిత సంఘం హర్షం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జనగణనలో కులగణన కూడా చేపట్టాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పడం పట్ల బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. జనగణనలో కులాల లెక్కలు అవసరం లేదని, ఇప్పటికే ప్రభుత్వం వద్ద తగిన సమాచారం ఉందంటూ గుమ్ముల సుధాకర్ అనే వ్యక్తి గత ఏడాది సెప్టెంబర్ 3న సుప్రీం కోర్టులో దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యాన్ని (పిల్) ధర్మాసనం కొట్టివేయడాన్ని ఆయన స్వాగతించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా రూపొందించి అమలు చేయాలంటే వెనుకబడిన కులాల ఖచ్చితమైన లెక్కలు ప్రభుత్వానికి తప్పనిసరని, కులగణన అనేది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం బీసీల సాధించిన ఘన విజయమని ఆయన అభివర్ణించారు. సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పుకు లోబడి దేశవ్యాప్తంగా తక్షణమే కులగణన చేపట్టాలని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన విజ్ఞప్తి చేశారు.బీసీల జీవితాలతో ఆడుకుంటూ, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా అడుగడుగునా అడ్డుపడుతున్న బీసీ వ్యతిరేక శక్తులపై పొలాస నరేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 1990లో మండల్ కమీషన్ నివేదిక ఆధారంగా నాటి ప్రధాని వి.పి.సింగ్ కేంద్ర ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇస్తే, కోర్టుల ద్వారా 1993 వరకు అమలు కాకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా 2018లో కేసీఆర్ సర్కార్ స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్లను, ఇటీవల రేవంత్ రెడ్డి సర్కార్ జీవో 9 ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లను సైతం కోర్టుల ద్వారా అడ్డుకోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. తాము చేస్తున్న ఈ పోరాటం ఏ ప్రభుత్వానికి, ఏ వర్గానికి లేదా మతానికి వ్యతిరేకం కాదని... కేవలం బీసీల హక్కుల సాధన కోసం, ఆత్మగౌరవం కోసం మరియు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా-



కోటా దక్కించుకోవడం కోసమేనని నరేందర్ స్పష్టం చేశారు.

# తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పట్టణ అధ్యక్షుల తుమ్ మధు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల కార్యక్రమంఐటీ విప్లవం, 18 ఏళ్లకే ఓటు హక్కు రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనం: తుమ్ మధు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుభారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వేములవాడ పట్టణ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్ మధు మాట్లాడుతూ.. దేశ సాంకేతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి కోసం ఆయన చేసిన త్యాగాలు వృథా పోనివ్వబోమని స్పష్టం చేశారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనదన్నారు. భారతదేశంలో నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక (ఐటి) రంగ వృద్ధికి, టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ అప్పట్లోనే పునాది వేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి దేశ రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేశారు. అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామీణ ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత వసతితో కూడిన విద్యను అందించడం కోసం దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని నాయకులు కొనియాడారు. దేశంలో అంతర్గత భద్రత, శాంతిని పెంపొందించడానికి అస్సాం, మిజోరాం, పంజాబ్ ప్రాంతాలలో చారిత్రాత్మక శాంతి ఒప్పందాలను కుదుర్చుకున్నారని



గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, కౌన్సిలర్లు ఏల శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పీర్ మొహమ్మద్, దుర్గం పరశురాం, కట్కూరి శ్రీనివాస్, ఇన్నారెడ్డి, ముప్పిడి శ్రీధర్, అక్కనపల్లి నరేష్, నాగుల విష్ణు, దండుగుల తిరుపతి, నాగుల మహేష్, నాగుల రవీందర్, అంబాటి చందు, దాడి మల్లేశం, కూర దేవయ్య, దేవేంద్ర, పల్లెపు రాజేందర్, పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలోని నిజాం సాగర్ చౌరస్తా ప్రాంతంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.ఈ సందర్భంగా వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, యువతకు ఆయన ఒక ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులోనే ప్రధాన మంత్రి పీఠం అధిరోహించారని, యువత రాజకీయాలలో, ఇతర రంగాల్లో ముందుండాలని కోరుకునే వారని, దానికి అనుగుణంగానే ఓటు హక్కు వయసును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు అవకాశలు కల్పించారని,అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో కొత్త ఒరవడులు సృష్టించి యువతకు ఉద్యోగ అవకాశలను కల్పించడంలో ముందున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అలే మల్లికార్జున్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సందీప్,మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, కౌన్సిలర్లు అన్వర్, షేరు, రామ్మోహన్, గణేష్, సత్యం, సిద్దిక్, వాజిద్, అంజాద్, లడ్డు, సాయిలు, జావీద్, బబ్లు,మోతిలాల్, కో-ఆప్షన్ సభ్యులు గొనె సునీత శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు,చాట్ల రాజేశ్వర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# సింగరేణిలో ఘనంగా సమీక్ష సమావేశాలు..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా లోని కేకే ఉపరితల గని పై ఉదయం, ఇల్లందు క్లబ్ వేదికగా సాయంత్రం మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు, సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్ష సమావేశాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మందమర్రి ఏరియా ప్రగతిలో కేకే ఓపెన్ కాస్ట్ గని అత్యంత వ్యూహాత్మకమైన మరియు కీలకమైన పాత్ర పోషిస్తోంది అని అన్నారు. భారీ యంత్రాల సహాయంతో తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తిని సాధిస్తూ, ఏరియాకు ప్రధాన ఆర్థిక వనరుగా నిలిచిందని కొనియాడారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ఓవర్ బర్డెన్ తొలగింపు మరియు బొగ్గు వెలికితీతలో కేకే ఓసీ ఉద్యోగుల శ్రమ అమోఘమైనదని, రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించి ఏరియా ప్రగతిలో ఈ గని అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఓపెన్ కాస్ట్ గనులలో అత్యాధునిక భారీ యంత్రాల సరైన వినియోగం, ఉత్పాదకత పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక ఫైనాన్స్ సంబంధిత విషయాలను అధికారులు ఉద్యోగులకు వివరించారు. కంపెనీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి నిర్దేశిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో చర్చించారు. గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచవచ్చని అధికారులు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తమ గనుల నుండి వెలికితీసే బొగ్గు నాణ్యతను మరింత మెరుగుపరచడానికి సమగ్ర నాణ్యతా నియంత్రణ చర్యలను చేపట్టి వినియోగదారులకు అత్యుత్తమ శ్రేణి బొగ్గును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టూ జిఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ ఎమ్. కుమారస్వామి, ఇంచార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, ప్రాజెక్ట్ ఇంజనీర్ వేంకట వంశిదర్, ఏ.జి.ఎమ్ ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డి.జి.ఎమ్ పర్సనల్ అశోక్, కిరణ్ కుమార్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, గని మేనేజర్ రామరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, సంక్షేమ అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఎన్నంలక్ష్మి ప్రకాష్ ప్రజా సేవకులు..

### ప్రజా నాయకుడు ఎన్నం ప్రకాష్...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో 49డివిజన్ ప్రజలకు సంబదించిన పెన్షన్స్ అప్డేట్ చేయడం కొరకు ఈ రోజు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా 49 వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ పాల్గొని జూన్ 15 వరకు కొనసాగుతుంది డివిజన్ ప్రజలందరూ ఈ లోపు ఎవరైతే పెన్షన్ తీసుకుంటున్నారో వారందరూ తప్పకుండా ఆధార్ కార్డు కాపీ తీసుకుని సంబధిత అధికారులు( వార్డు ఆఫీసర్) కి ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి 12:00 వరకు అప్డేట్ చేయించుకోగలరని కోరుతున్నాం. కార్పొరేటర్ కార్యాలయం మరియు సనాతన దర్మం సేవా సమితి లో అందుబాటులో ఉంటారు రోజు దాదాపు గా 100 మంది వరకు పాల్గొన్నారువార్డు ఆఫీసర్ మండే శిరీష అప్డేట్ చేశారు, ఈ కార్యక్రమంలో లంబు సుధాకర్ రెడ్డి, గాధగోని రమేష్, ఉమారాణి, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## వేములవాడ రూరల్ మండలం లో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రూరల్ మండల పరిధిలోని గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు నిర్వహణ. మత్తు పదార్థాల విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు తప్పవు– ఎస్ ఐ వెంకట్రాజం. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లోని గ్రామాలలో కిరాణా పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం పేర్కొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల పరిదిలోని అంగన్వాడి కేంద్రాల ఆద్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి మంచి స్పందన లభించిందిప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదికలో ప్రభుత్వ పాఠశాలల పట్ల వాటి బలోపేతానికి తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెలుతున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొని విద్యాభివృద్ధి చేయాలని అన్నారు ప్రభుత్వం కల్పించే ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, ఉచిత నోటు పుస్తకాలతో పాటుగా మధ్యాహ్నం భోజనం లాంటి పథకాలను వినియోగించు కోవాలని అన్నారు నాణ్యమైన విద్య అనుభవం కలిగిన ఉపాధ్యాయులతోనే సాధ్యమని కావున ప్రభుత్వ బడులలో మీ పిల్లల్ని చేర్పించాలని అన్నరు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అయేషా సర్పంచ్ బొడిగె లావణ్యాఅనిల్, ఉప సర్పంచ్ శెనిగరపు స్వామి, నాయకులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం



## ఘనంగా బిజెపి నేత, కంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ జన్మదిన వేడుకలు..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ , ఏడవ డివిజన్ బిజెపి నేత, కంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోట సాగర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి కార్యకర్తలు అన్న ప్రసాద వితరణ, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## బీబీపేట్ మండల మహిళా సమాఖ్యలో అవగాహన కార్యక్రమం

**మానసిక ఆరోగ్యం జీవితంలో కీలకం**

**మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత**

**సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇన్స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బీబీపేట్ మండల మహిళా సమాఖ్యలో మానసిక ఆరోగ్యం, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాలు, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ మోసాల నివారణ మరియు వ్యక్తిత్వ వికాసం అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ కుటుంబంలో మానసిక ప్రశాంతత లేకపోతే పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం కుటుంబాలను నాశనం చేసే ప్రమాదకర అలవాటని పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైందని, శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని అన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, పరస్పర గౌరవం, ఆప్యాయతతో కూడిన వాతావరణం ఉంటే పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఎదుగుతారని వివరించారు.ల్లిదండ్రులు పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచి, వారి భావోద్వేగ పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. ఒత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులతో పంచుకోవడం, అవసరమైతే నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతను




కాపాడుకోవచ్చన్నారు.ముఖ్యంగా యువత సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అలాగే సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేయడం, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు పంచుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్లైన్కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, తక్షణ స్పందనతో నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్రవంతి, గ్రామ సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడిగా ఏడుకోల పవన్ నియామకం.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**



: మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కాంగ్రెస్ కమిటీలో పట్టణ ఉపాధ్యక్షుడిగా ఏడుకోల పవన్ కుమార్ నియమితులు అయినట్లు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి లకు పవన్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, కుల సంఘాల నాయకులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

మండలం లోని వివిధ గ్రామాలలో మాజీ ప్రధాని రాజీవ్ంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండల వ్యాప్తంగా వర్ధంతి ని నిర్వహించారు. పైనంపల్లి లో సర్పంచ్ కుక్కల నరేష్ ఆధ్వర్యంలో చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డిమల్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. పులిహోర ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి తాసిల్దార్ కి వినతిపత్రం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి తహసీల్దార్ కి రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమి, తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి,యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టాలని , వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లే బోయిన గోవిందరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పుట్టా సత్యనారాయణ మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ , కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు



# ఇందిరా నగర్ మసీదులో ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ ముగింపు

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల అందజేత

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే 21:**

గడిచిన నెల రోజులపాటు నగరంలోని ఇందిరానగర్ (ఏక్ మినార్) మసీదులో నిర్వహించిన ఇస్లాం వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఇందులో విద్యార్థులకు వజూ, నమాజ్ పద్ధతులను ఆచరణాత్మకంగా నేర్పి, అందులో చదివే సూరాలను కంఠస్థం చేయించారు. ఈ సందర్భంగా మసీదు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో వేసవి శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. మొదటి బహుమతి దక్కించుకున్న ఎస్కె. అర్షాన్ కు సైకిల్ అందజేయగా, రెండో బహుమతి ఎస్కె. అర్ఫాన్ కు రూ. 2 వేలు నగదు, మూడు, నాలుగు బహుమతుల కింద సాద్ అమీన్, ఆఖిబ్ లకు రూ. 1000ల నగదు అందజేశారు. వేసవి శిబిరం లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మసీదు కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏక్ మినార్ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ అలీ, ఉపాధ్యక్షుడు యాఖుబ్ పాష, కార్యదర్శి గౌసుద్దీన్, ఇమామ్ - ఖతీబ్ హాఫిజ్ మహ్మద్ అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35 వర్ధంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారతరత్న దివంగతనేత, స్వర్గీయ భారతదేశ మాజీ ప్రధాని కి జోహార్..... జోహార్..... నేడు భారతదేశ దివంగత నాయకుడు మాజీ ప్రధాని,స్వర్గీయ రాజీవ్ గాంధీ భారత రత్న 35 వ వర్ధంతి సందర్భంగా ఎమ్. జి. ఎం. కూడలి లో గల ఆయన విగ్రహానికి టీ. పి. సీ. సీ. డెలిగేట్ మెంబర్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు, ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నవభారత నిర్మాణానికి సాంకేతికతే పునాది అని నమ్మిన నిస్వార్ధ నాయకులు అని ఈ సందర్భంగా ఆయన ను స్మరించు కున్నారు, తర్వాత కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ పూల మాల వేసి స్మరించుకున్నారు, ఈరోజు కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర సెక్రటరీ గిరిగిరి పుష్ప , సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, వరంగల్ తూర్పు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని నల్గొండ రమేష్ తెలిపారు.



# ఐకేపీ కార్యాలయం వద్ద రసాభసా...!





**సమ్మెలో ఉన్నారు ఆఫీస్ కు ఎందుకు వచ్చారన్న ఏపీయం బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండన్న వీవో లు. గ్రామదీపికలు...వర్సెస్ గ్రామ సమాఖ్యలు ఆరుపులు, కేకల మధ్య కార్యాలయం వద్ద ఉద్రిక్తత**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద గురువారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఐకేపీ కార్యాలయం లో సీఆర్పీ లతో గ్రామ సమాఖ్య అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. విషయం తెలుసుకున్న సమ్మె లో ఉన్న గ్రామదీపికలు ఐకేపీ కార్యాలయం వద్దకు వచ్చారు. తొలుత కార్యాలయం వద్ద ఐకేపీ ఏపీయం సురేందర్బాబు ను . కలిసి మాట్లాడేందుకు వేచి ఉన్నారు. చాలా సేపటి వరకు వారిని 'కలవకుండా తన పనులు చూసుకుంటున్నారు. చివరకు గ్రామదీపికలు తమను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. మీరు సమ్మె లో ఉన్నారు...కార్యాలయం కు ఎందుకు వచ్చారు. మీతో మాకు పని లేదంటూ వారితో వాగ్వివాదంకు దిగారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా మీరు సమ్మె అంటూ ఇబ్బందులు పెడుతున్నారని వారి పై మండిపడ్డాడు. దీంతో గ్రామదీపికలు కూడ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అక్కడ కు వచ్చి గ్రామ దీపికల ను చూసి నవ్వి...హేళనగా మాట్లాడారు...అంతటి తో ఆగకుండా కార్యాలయం బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండి అంటూ హేళనగా మాట్లాడటంతో గ్రామదీపికలు నిలదీశారు. ఆరుపులు, కేకలతో కార్యాలయం దద్దరిల్లింది. ఇరువురు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఘర్షణ విషయం తెలుసుకున్న స్థానిక ఏఎస్సై సిబ్బంది తో ఘటనా స్థలం కు చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా గ్రామదీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడారు...వెట్టి చాకిరి చేస్తున్న తమను ఏపీయం కార్యాలయం కు ఎందుకు వచ్చారని ప్రశ్నించటం బాధకరమని పేర్కొన్నారు. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు బయట టెంట్ వేసుకుని నిరసన తెలపండి అని సలహాలు ఇస్తూ హేళన చేయటం సరికాదని అన్నారు. గ్రామాలలో గ్రామ సమాఖ్యల కు సహకరించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం నుంచి నిరసన లు తీవ్ర స్థాయి లో చేపడుతున్నట్లు తెలిపారు. నిరహార 'దీక్షలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రామ సమాఖ్యల కు సహకరించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం నుంచి నిరసన లు తీవ్ర స్థాయి లో చేపడుతున్నట్లు తెలిపారు. నిరహార దీక్షలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శ్రీలక్ష్మి, సుధారాణి, రేష్మ, వనజ, విజయ, లక్ష్మి, వాణి, శేషమ్మ, మమత, సుజాత, భారతి తదితరులు పాల్గొన్నారు...

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**రూ.4.02 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

**తెల్దారుపల్లిలో రూ.9 కోట్లతో ప్రగతి పనులు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే 21:**

ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి రాముడు చెరువు మీదుగా ఖమ్మం-కోదాడ రహదారి వరకు రూ. 4.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటికే రూ. 9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం క్రమ పద్ధతిలో నెరవేరుస్తోందని.. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు.

**త్వరలోనే కొత్త ఆసరా పింఛన్లు**

రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు సన్నధాన్యానికి రూ. 500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండ డిసిసి భవన్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ లోని డి సి సి భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ ఎంపీ కడియం కావ్య,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని తెలిపారు.




# గీసుకొండ కొనాయిమాకుల క్రాస్ రోడ్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గీసుగొండ మండలం కొనయమాకుల క్రాస్ లోని రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఆయుభ్,ఎంపీ కడియం కావ్య,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మాజీ మేయర్ గుండు సుధారాణి తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

### కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పరిధిలోని రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో .

# రాజీవ్ గాంధీ స్టాచు పార్కు అభివృద్ధికి పనులకు శంకుస్థాపన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాజీవ్ గాంధీ సేవలు ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాజీవ్ గాంధీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో టెక్స్టైల్ పార్కు అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి

దాదాపు 60 లక్షలతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ స్టాచు మరియు పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం గీసుగొండ సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పరిధిలోని రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో కూడా నిధులు దాదాపు 60 లక్షలతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ స్టాచు మరియు పార్క్ అభివృద్ధి పనులకు కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మాజీ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్,జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు,దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ నిరంతరం పనిచేశారు అన్నారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూముల కోల్పోయిన భూ నిర్వాసితులకు రుణపడి ఉంటాము అని, రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో మెరుగైన వసతులతో కూడిన ఆధునిక మోడల్ కాలనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో కూడా నిధులు దాదాపు 60 లక్షలతో స్టాచు, పార్కును అభివృద్ధి చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని టెక్స్టైల్ పార్క్ పనులను వేగవంతం చేశారన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని చరిత్రను



తిరగరాసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాజీవ్ గాంధీ కుటుంబం త్యాలగ కుటుంబం అని, దేశ సమగ్రతకు, సమానత్వానికి పోరాటం చేశారన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటన అనంతరం భూ నిర్వాసితులకు గృహ నిర్మాణం కోసం 863 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసారన్నారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణం, 11 కె.వి 3 ఫేజ్ 5 వైర్ ఎల్టీ లైన్స్, కొత్త ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

# ఆజంజాహీ మిల్స్ కాలనీ సీఐగా కర్రె స్వామి బాధ్యతల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా తనదైన శైలిలో విధులు నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకున్న కర్రె స్వామి తాజా జోనల్ బదిలీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఆయన వరంగల్ పరిధిలోని ప్రతిష్టాత్మక ఆజంజాహీ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) గా గురువారం విధుల్లో చేరి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ పారదర్శకమైన పోలీసింగ్ అందించడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నేరాల నియంత్రణలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన రాకతో స్థానికంగా నేరస్తుల ఆటకట్టించడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతారని స్థానికులు భావిస్తున్నారు.



# భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### సేవా కార్యక్రమాలతో కాంగ్రెస్ నేతల ఆదర్శం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ యువతకు సాంకేతిక అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణానికి మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి, సమాచార విప్లవం, యువత సాధికారత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.నివాళుల కార్యక్రమం అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అన్నదానం చేయడంతో పాటు పాలు, పండ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటిచెప్పారు.రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం జిల్లా డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప శ్రీనివాస్ ఉమారాణి. ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,పండ్ల రాజు, గుడుగుల శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కారంగుల అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు, అంజద్, మాజీద్ , లడ్డు, బబ్లు, అన్వర్ అహ్మద్, సిద్దఖ్, కాళ్ల గణేష్, మోతిలాల్, గోనె శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, భూమని బాలరాజ్, కళ్లెం సత్యం, యూనిస్, వాజిద్, గడ్డమీది మహేష్, నాయకులు, కార్యకర్తలు పెద్ద









సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు.

# గుండ్లపల్లి మండలంలో ఎక్సైజ్ దాడులు

### నాటు సారా అక్రమ దారులకు అరెస్ట్ పట్టివేత

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎస్‌టిఎఫ్ హైదరాబాద్, ఎన్‌ఎఫ్‌టి. ఎన్‌ఎల్‌జి మరియు డిటిఎఫ్ ఎన్‌ఎల్‌జి బృందాలతో కలిసి గుండ్లపల్లి మండల పరిధిలోని గొనకొల్లు, ఏడ్లగడ్డ తండ మరియు గుండ్లపల్లి గ్రామాలలో సంయుక్త దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఐడిఎల్ అక్రమ అమ్మకం మరియు స్వాధీనానికి సంబంధించిన కేసులను గుర్తించాము.

**స్వాధీనం వివరాలు**

నమోదు చేసిన కేసులు: 06అరెస్టు చేయబడిన వ్యక్తులు 03 స్వాధీనం చేసుకున్న సామాగ్రి (14) లీటర్ల ఐడి లిక్కర్.(600) లీటర్ల ఎఫ్‌జె వాష్‌ను సంఘటనా స్థలంలోనే ధ్వంసం చేయడం జరిగింది. ఈ నాటు సారా దాడులలో ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రీల్స్‌తో ములుగు పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలి

### లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**నీలగిరి వార్త ములుగు ప్రతినిధి :**

ఇన్‌ఫ్లుయెన్సర్లు రీల్స్‌తో ములుగు జిల్లా పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలని, లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు.గురువారం ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహ దేవరావు గారు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్'పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ములుగు జిల్లా టూరిజంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్‌పై ఇన్‌ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి చర్చించారు. రీల్స్ కాంపిటీషన్ విధి విధానాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బహుమతుల వివరాలు తదితర అంశాలను



వారికి వివరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా మొదటిసారిగా వినూత్న పద్ధతిలో ములుగు జిల్లాలోని అనేక పర్యాటక ప్రాంతాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్' నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలపై 4ఖ వీడియో క్వాలిటీతో రీల్స్ సమర్పించాల్సి ఉంటుందని, ఆసక్తి కలవారు తమ వీడియోలను మే 21వ తేదీ నుంచి మే 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని, ఆన్‌లైన్ విధానంలో డీపీఆర్‌ఓ రఫీక్ 99483 92976, ఏపీఆర్‌ఓ వేణు 9494970535 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించవచ్చని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి జూన్ 2వ తేదీన ప్రథమ బహుమతి రూ.21,000, ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000 అందించ బడుతు ందన్నారు. ములుగు జిల్లాలో ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి పర్యాటక కేంద్రాలు, జలపాతాలు, అభయారణ్య అందాలు, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కలగలిసి అనేక పర్యాటక ప్రాంతాలు ప్రకృతి వైవిధ్యభరితంగా నెలవై ఉన్నాయని పేర్కొన్నారు. జూన్ మాసం నుంచి పర్యాటక ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉంటుందని, వారందరికీ ములుగు జిల్లా సాదర ఆహ్వానం పలుకుతుందన్నారు. రీల్స్ కాంపిటీషన్ ద్వారా ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలకు మంచి బ్రాండింగ్ వచ్చే విధంగా పూర్తి వివరాలతో, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రీల్స్‌ను రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, ఈడీఎం దేవేందర్, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆధునికతకు మార్గదర్శి, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు...

**నీలగిరి వార్త ,గోదావరిఖని :**

రామగుండం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం జీఎం కాలనీ మూలమలుపు వద్దనున్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయకులు కాల్వ లింగస్వామి,డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,కార్పొరేటర్లు ధూళికట్ట సతీష్, మాటూరి సత్య ప్రసాద్, నాయకులు గడ్డం శ్రీనివాస్,గంగ శ్రీనివాస్, బెంద్రం రాజిరెడ్డి, కల్వల రంజిత్, ఈదునూరి హరిప్రసాద్, ఓదెలు యాదవ్,బాలరాజ్ కుమార్, అనుమ సత్యనారాయణ, కనుకుంట్ల అశోక్, శరత్, లతో పాటు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు అర్పించారు.



# ఎండ ఉగ్రరూపం: చీకట్లోనే ఉపాధి పనులకు కూలీలు





**నీలగిరి వార్త , ఆసిఫాబాద్, జిల్లా ప్రతినిధి**

**21 మే 2026**

ఆసిఫాబాద్ జిల్లాలో ఎండలు ఉగ్ర రూపం దాల్చడంతో ఉపాధి హామీ కూలీలు తెల్లవారుజామునే చీకట్లో పను లకు బయలుదేరుతున్నారు. వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో ఉపాధి హామీ పనుల కోసం కూలీలు తెల్లవారుజాము 4 గంటలకే మస్టర్ ఫోటో కోసం పని ప్రదేశానికి చేరుకుంటున్నారు. 45 డిగ్రీలకు చేరిన ఎండల తీవ్రతతో పగటిపూట పనులు చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో అధికారుల సూచన మేరకు సూర్యో దయానికి ముందే పనులు ప్రారంభించి ఉదయం 10 గంటల లోపే ముగిస్తు న్నారు. చీకటిలోనే బీడు భూముల్లోకి చేరుకుని, మొదటి మస్టర్ ఫోటో దిగిన తర్వాత పనులు మొదలు పెడుతున్నారు.

**ఎండల భయంతో**

**చీకట్లోనే ఉపాధి బాట**

వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశం లో పొలంలోనే సేదతీరుతున్న దృశ్యం. పగటిపూట 45 డిగ్రీల ఎండలకు భయ పడి తెల్లవారుజాము 4 గంటలకే పనులకు వస్తున్నారు. మండుటెండలు కూలీల బతుకులను చీకట్లోకి నెడుతు న్నాయి. ఎండ తీవ్రతతో కూలీలు పనులు చేయలేక ఆర్థికంగా నష్టపో తున్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు చీకట్లోనే పనులకు రావడం ఒక్కటే మార్గమని కూలీలు వాపోతున్నారు.

# రైతులకు అందుబాటులో సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువులు

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త :**



రైతులకు అందుబాటులో సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువులైన జిలుగా విత్తనాలు 50 శాతం సబ్సిడీపై లభిస్తున్నదని ఏఈఓ వినయ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మీడియాకు తెలిపిన సమాచారం మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డిసియంఎ స్, కోఠి కాంప్లెక్స్ లోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంతోపాటు మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలోని డి సియంఎస్ అందుబాటులో ఉన్నాయన్నా రు. కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నకలు, ఆధార్ కార్డ్ నకలు సమర్పించి తీసుకో వాల్లన్నా రు. ఒక బస్తా జిలుగా 30 కేజీ లకు 2.20 ఎకరాలకు సరి పోతుందని, ఒక కేజీ పూర్తి ధర 163.50 రూపాయలు సబ్సిడీ మొత్తం కేజీ కి 81.75 రూపాయలు కాగా రైతు చెలించవల్సిన ధర కేజీకి 81.75 రూపాయలన్నారు.ఒక బస్తా 30 కిలోల బరువు ఉంటుందని, రైతులు 2452.50 రూపాయలు చెల్లించి తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

## - డాక్టర్ రఘు నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు

**మెట్ పల్లి నీలగిరి వార్త మే 21:**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులు స్నానం కోసం వెళ్లి కోనేరులో పడి మృతి చెందిన ఘటనపై నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ ఘటన నిజంగా హృదయ విదారకమైనదని, ఒకేసారి ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం అని అన్నారు.ఈ వార్త విన్న ప్రతి ఒక్కరూ కలత చెందారని, యావత్ జిల్లా ప్రజలను ఈ ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. చిన్నారుల తల్లిదండ్రుల బాధను మాటల్లో వర్ణించలేమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని డాక్టర్ రఘు పేర్కొన్నారు. ఇటీవల వేసవి సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో చిన్నారులు చెరువులు, కోనేరులు, కాలువలు, బావుల దగ్గరికి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పిల్లలు ఎక్కడికి వెళు న్నారు, ఎవరితో కలిసి తిరుగుతున్నారు అనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు. చిన్నారులు అమాయకులని, ఆటపాటలలో ప్రమాదాలను గుర్తించలేరు, కాబట్టి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల దగ్గర పిల్లలను ఒంటరిగా పంపించకూడదు. ప్రతి కుటుంబం జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి విషాద ఘటనలను నివారించవచ్చు అని డాక్టర్ రఘు అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.

# “డి మార్ట్” తో యువతకు భవిష్యత్తు.

**స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు.**

**రామగుండం ఎమ్మెల్యే “డీ మార్ట్” లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.**

**“డి మార్ట్” ఏర్పడడంతో నగరవాసులు హర్షశీ వ్యక్తం చేస్తున్నారు.**






**నీలగిరి వార్త గోదావరిఖని :**

రామగుండం కార్పొరేషన్ పరిధిలో ని గౌతమ్ నగర్ ప్రాంతంలో “ డి మార్ట్ “ ఏర్పడడంతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, యువత భవిష్యత్తు మారిపోతుందని స్థానిక యువత సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రామగుండం కార్పొరేషన్ ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న “డీ మార్ట్ “ ఏర్పడడంతో స్థానిక ప్రజలు, రామగుండం లోని చుట్టుపక్క గ్రామాల ప్రజల సైతం సంతోషంగా ఉన్నారు. రామగుండం కార్పొరేషన్ ప్రజలు “డి మార్ట్” లో వస్తువులు కొనడానికి దగ్గరలోని కరీంనగర్, మంచిర్యాల, ప్రాం తాలకు వెళ్లి ఎంతోమంది నిత్య వసర వస్తువులు కొనుగోలు చేసేవారు. గోదావరిఖని ప్రాంతంలో ఏర్పడుతున్న “డీమార్ట్ “ తో ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం తప్పుతుందని స్థానిక ప్రజలు అంటున్నారు.

**స్థానిక యువకుల్లో ఉత్సాహం.**

గోదావరిఖని ప్రాంతంలో “డీ మార్ట్ “ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ఠాగూర్ చొరవతో గోదావరిఖని ప్రాంతంలో “డి మార్ట్’ ఏర్పడడంతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని యువత సంతోషంగా ఉన్నారు.


**స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.**

గోదావరిఖని ప్రాంతంలో కొత్తగా ఏర్పడుతున్న “డీమార్ట్” లో గోదా వరిఖని ప్రాంతంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా రామగుండం ఎమ్మెల్యే కృషి చేయాలని స్థానిక యువత, నిరుద్యోగులు ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు. “డి మార్ట్” తో పాటు ఇతర “బ్రాండెడ్ “ కంపెనీ లు కూడా ఈ ప్రాంతానికి తీసుకువచ్చేలా స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని యువత అంటున్నారు.

**‘ఖని ‘వ్యాపారస్తుల్లో ఆందోళన.**

గోదావరిఖని ప్రాంతంలో “ డి మార్ట్ “ ఏర్పడంతో గోదావరిఖని ప్రాంతంలోని వ్యాపారస్తులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో “డీమార్ట్ “ ఏర్పడంతో తో రామగుండం కార్పొరేషన్ ప్రజలు “డి మార్ట్ “కే వెళ్లి నిత్య అవసర వస్తువులు కొనుగోలు చేస్తారని స్థానిక వ్యాపా రస్తులు కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గోదావరిఖని ప్రాంతానికి “ డి మార్ట్ “ ఏర్పడడంతో రామగుండంలోని యువత, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అత్యంత వైభవం గా సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం.

**జయశంకర్ భూపాలపల్లి.మే 21,**

**నీలగిరి వార్త**

శ్లో॥ ప్రణీత వరదా వైణ్య గౌతమీచ సరస్వతి॥ సద్యః పంచ వహం త్యత్ర ప్రయాగా త్కోటి శోధికం ॥ కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రో ఛ్చారణలతో మారు మ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరసంగా ప్రారంభం అసంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రాదాయానికే పరిమితమైన సరస్వతి అంత్య పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

**గణపతి పూజతో...**

గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.43 గంటలకు సరస్వతి నది అంత్య పుష్కరాలు అంగ రంగ వైభవం గా ప్రారంభం అయ్యాయి.



గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్ లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవా దాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి, రంగారెడ్డి ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెంత్య పుష్కర వేడుక ప్రారం భోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది అంత్య పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు.

**పీఠాధిపతిచే...**

అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు. అనం తరం శ్రీ కాళేశ్వర మక్తీశ్వర స్వామిని, శ్రీ శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లా డుతూ పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పి నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా అశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

# రామడుగు రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు:

**రామడుగు:నీలగిరి వార్త**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం రామడుగు మండలంలోని రామడుగు రైతు వేదికలో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రార్స్ జగిత్యాల శాస్త్రవేత్త డాక్టర్ స్వాతి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని దీని వల్ల పోషకాల లోపాలను గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించవచ్చని వారు సూచించారు. ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ జీవన ఎరువుల వైపు రైతులు ఆలోచించాలని సహజ సిద్ధమైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని జగిత్యాల శాస్త్రవేత్త డాక్టర్ స్వాతి తెలిపారు. సరైన పద్ధతిలో సరైన మోతాదులో సరైన సమయంలో ఎరువులు యాజమాన్యం పాటిస్తే చాలావరకు తెగుళ్ల పురుగుల బెడద ఉండదని అన్నారు. అలాగే రైతు సోదరులందరూ కూడా ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని ఇది మానవాళి మనుగడకు ఎంతో అవసరమని వారు తెలిపారు.అవసరానికి మించి ఒకే విడతలో ఎరువుల వాడకము విరివిగా జరపరాదని విడతలవారీగా ఎరువులు వాడడం వల్ల మొక్క కూడ సరైన దిశలో పెరుగుతుందని అలాగే రైతులందరూ సమగ్ర ఎరువుల యాజమాన్యం పోషకాల సమతుల్యత సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సరైన యాజమాన్యం పాటించాలని రైతులకు సూచించారు. అవసరం మేరకు రసాయనాల వినియోగం పంట మార్పిడి పాటించడం మార్కెట్ లో గిరాకీ ఉన్న వారి రకాల సాగు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.ప్రభావతి వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు తదిత రులు పాల్గొన్నారు.







